# కర్నూలు | నంద్యాల వార్త

18 సెప్టెంబర్ . 2023 సోమవారం పేజీలు 4


# సీఎం పర్యటనను విజయవంతం చేయండి

**- 1000మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు : జిల్లా కలెక్టర్, ఎస్పీ**



**నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 19వ తేదిన నంద్యాల జిల్లాకు రానున్నారు. ముఖ్యమం త్రి పర్యటనలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల పరిశీలకులు తలశీల రఘురాం, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. బందోబస్తు, బహిరంగ సభ వేదిక, హెలిప్యాడ్‌లలో ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సేఫ్ రూముల్లో అత్యవసర మందులతోపాటు నిపుణులైన వైదు ్యలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యశాఖ అధికారి డా.రాగిరి వెంకటరమణను ఆస్పత్రి సూపరెండెంట్ వరప్రసాద్‌ను ఆదేశించారు. సుమారు వెయ్యిమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేపట్టామని ఎస్పీ వివరించారు. తాగునీటి కోసం చెరువులకు నీటిని నింపడంతోపాటు, రూ.40కోట్లతో నిర్మిస్తున్న 100పడకల ఆస్పత్రిని సీఎం ప్రారంభించనున్నారని తెలిపారు. సమావేశంలో డీఆర్‌ఓ పుల్లయ్య, ఎస్‌ఎస్‌జీ డైరెక్టర్ రంగబాబు, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ సంతోష్, పోలీసు అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నమామి ప్రణవ.. గణేశా..!

"నిర్విఘ్నం కురువే దేవా.. సర్వకార్యేశు సర్వదా".. విఘ్నాంధకార సూర్యాయ మహాదేవాయతే నమ:" అంటూ ఆది దేవుడిని పూజించే రోజు రానే వచ్చేసింది.. గణనాధుడు జ్ఞానానికి ప్రతినిధి..॥ శుక్లాంరధరం విష్ణుం..శశివర్ణం చతుర్భుజం.. ప్రసన్న వదనం ధ్యాయేత్.. సర్వ విఘ్నోపశాంతియే తలచిన కార్యక్రమం నిర్విఘ్నంగా సాగాలంటే ఆ విఘ్ననా యకున్ని అనుగ్రహం తప్పనిసరిగా కావాల్సిందే.. దైవారాధనలో, పూజాదికార్యాల్లో, సర్వ శుభకార్యాల ఆరంభంలో ఈ మొత్తం జగత్తులో తొలి పూజలందుకునే స్వామి శ్రీ గణేశ్వరుడే.. జప హోమాదుల్లోనూ గణపతి పూజే ప్రథమ కర్తవ్యం.. ప్రతి ఒక్కరు ఏదైన శుభకార్యం మొదలు పెట్టిన సందర్భంలో 'నమామి ప్రణవ గణేశా..మము బ్రోవుమని, మహా గణపతిం.. మనసా స్మరామి అని శుభకార్యాలకు ముందుగా ఆలపించే వినాయకుడి స్తోత్రం.. భాద్రపద శుద్ధ చవితి మొదలు తొమ్మిది రోజుల పాటు (కొన్ని ప్రాంతాలలో) పూజల కోసం గణనాధుని కొలిచేందుకు భక్తులు సిద్ధమయ్యారు. సమస్త భారతదేశ ప్రజలు వైభవంగా జరుపుకునే పర్వదినం వినాయక చవితి పండుగ.. గణాలకు అధిపతియైన గణపతి ప్రజల నిత్య జీవితంలో ఒక విడదీయరాని విభాగంగా మారిపోయాడు"..

కోసిగి, ప్రభాతవార్త :

*భాద్రపద మాసంలో శుక్లపక్ష చవితి రోజు విఘ్నేశ్వరుడు జన్మించడం, ఆయనకు ఆ రోజే విఘ్నాధిపత్యాన్ని ప్రసాదించడం జరిగినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి..*

పూర్వ కాలమున గజముఖుడైన గజాననుడు అనే రాక్షసుడు శివుని గురించి ఘోర తపస్సు చేసాడు. అతని తపస్సునకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు.. అంతట గజాసురుడు పరమేశ్వరుడిని స్తుతించి, స్వామీ నీవు నా ఉదరమందే (కడుపులో) నివసించాలి అని కోరుతాడు..దాంతో భక్తసుల భుడగు శివుడు అతడి కుక్షి యందుండిపోతాడు. ఈ విషయం తెలియని జగన్మాత పార్వతి భర్తను వెదుకుతూ ఆయన గజాసురుని కడుపులో ఉన్నాడని తెలుసుకుంటుంది. శివుడిని దక్కించుకునే ఉపాయం కోసం మహావిష్ణువున్ని ప్రార్థిస్తుంది. ఇక శ్రీహరి బ్రహ్మాది దేవతలను పిలిపించి చర్చించాడు. గజాసురుని సంహారమునకు గంగిరెద్దు మేళమే తగినదని నిర్ణయించి, నందీశ్వరుని గంగిరెద్దుగా అలంకరించి, బ్రహ్మాది దేవతలందరిచే తలకొక వాయిద్యమును ధరించి గజాసుర పురానికి వెళ్లి జగన్మోహనంగా గంగిరెద్దులను ఆడించారు.. ఈ విషయం తెలుసుకున్న గజాసురుడు వారిని పిలిపించి తన భవనం ఎదుట గంగిరెద్దును ఆడించాలని కోరుతాడు. దీంతో బ్రహ్మాది దేవతలు రసరమ్యంగా వాయిద్యాలు వాయించి చిత్ర విచిత్రంగా గంగిరెద్దును ఆడిస్తారు. ఈ ప్రదర్శనను తిలకించి పరమానంద భరితుడైన గజా సురుడు ఏమి కావాలో కోరుకొండి ఇస్తానని మాట ఇస్తాడు..అంతలో శ్రీహరి ఇది శివుని వాహనమగు నంది....

• వివరాలు 2లో



## నల్లమల్ల ఘాట్‌రోడ్డులో.. లోయలోపడ్డ..
## ట్యాంకర్, ద్విచక్ర వాహనం

**-తప్పిన పెను ప్రమాదం**
**స్వల్పగాయాలతో బయటపడ్డ డ్రైవర్**



**నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్తః** నంద్యాల-ఒంగోలు జాతీయ రహదారిలో గిద్దలూరు నల్లమల ఘాట్‌రోడ్డులో బెస్ క్యాంపు సమీపంలో బొగద స్వరంగం మలుపువద్ద ప్రమాదవశాత్తు లోయలో ట్యాంకరు, ద్విచ క్రవాహనం లోయలో పడ్డాయి. ఈరహదారిలో ఘాట్‌రోడ్డు అధిక మలుపులు తిరిగి ఉండడం తరుచు ప్రమాదాలకు నిలయంగా మారింది. శనివారం రాజమండ్రి నుండి తాడిపత్రికి కోకో కోలా లిక్విడ్‌తో ట్యాంకరు వెళ్తున్న సమయంలో మలుపువద్ద ఉన్న ద్విచక్రవాహనం ఉంది. అదే సమయంలో గిద్దలూరు నుంచి నంద్యాల వెళ్తున్న కారును ట్యాంకరు ఢీకొంది, లోయలో ద్విచక్రవా హనం, ట్యాంకరు పడింది. అది కోకో కోలా లిక్విడ్ కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. డ్రైవర్ స్వల్పగాయాలతో బయటప డ్డారు. మహానంది, గిద్దలూరు పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ ఘాట్ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

## చంద్రబాబుకు తోడుగా.. మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా

**: అక్రమ అరెస్టులను ఖండిస్తూ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం**



2లో

**ఆత్మకూరు సెప్టెంబర్17,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులు ఖండిస్తూ చంద్రన్నకు తోడుగా మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఉంటూ అదివారం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణంలో పలు కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారంను ప్రజల ముంగిట కొనసాగించారు. ముందుకు ఇందిరానగర్ సిఎస్ఐ చర్చిలో నంద్యాల డయాసిస్ బిసేప్ పుషా ్పలత ఎగోని, రేవరేన్ ఐజక్‌బాబుల ఆద్వర్యంలో ప్రత్యేక ప్రార్థనాలు చేశారు. అనంతరం గౌడ్ సెంటర్‌లో సంతకాల సేకరణ చేసి ప్రజలను కరపత్రాలతో అవగాహన కలి ్పంచారు. 6వ రోజు కొనసాగుతున్న మహనంది, గ్రామీణ ప్రాంతాలు, మండలాల నాయకులతో రిలే నిరహారదీక్షలను మాజీ ఎంఎల్ఏ బుడ్డా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి పరులు రాజ్యం ఏళ్ళుతుంటే నిజాయితి పరుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టులు చేయించడం ఎంత వరకు..

# బాబు అరెస్టుతో.. లాభపడేది ఎవరు..!?

కర్నూలు, ప్రభాతవార్త :

చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఎవరికి లాభదాయకం ఎవరికి నష్టం అన్నది ర్త్రాష రాజకీయాల్లో హాట్ టాపిక్. కచ్చితంగా ఒకరికి మంచి చేస్తుంది అనడంలో సందేహం లేదు. మంచి చేయడం అంటే చిన్నాచితకా కాదు ఏకంగా అధికారంలోకి వచ్చే స్థాయి మంచి. మరి ఆ మంచి ఎవరికి జరుగుతుంది అరెస్టు అయిన బాబుకేనా..? అరెస్టు చేయించిన జగన్‌కా..? ఈ విషయంలో ఎవరికి వారు అంచనాలు కడుతున్నారు. దేశం పార్టీ తమకే లాభదాయకమని బల్లగుద్ది మరీ చెబుతోంది. అదే క్రమంలో జగన్ పార్టీ బాబు అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్తాం... బాబును ఎండగడతాం... మాకే లాభం అంటూ ధీమా వ్యక్తం చేస్తోంది. చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఖైదీగా ఉన్నారు కానీ బయట ఉన్న టిడిపి శ్రేణులు ఆందోళన బాట కాకుండా సానుభూతి బాట పట్టడమే ఒక పొలిటికల్ గేమ్. తమ నాయకుని అరెస్ట్ చేస్తే ఆందోళన చేయడమే అందరికీ తెలుసు.. కానీ టీడపీ సాధారణ ధర్నాలు చేస్తూ... ఎక్కడికక్కడ ప్రచారం చేసుకుంటూ ఇదంతా రాజకీయ కక్ష సాధింపు ప్రజల్లో సానుభూతిని పెంచుకుంటున్నారు.

• వివరాలు 2లో

- *సానుభూతితో అధికారం అంటున్న టిడిపి..!*
- *బాబు అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్తూ... మళ్లీ అధికారంలోకి అంటున్న వైసీపీ*
- *మద్దతుతో మిత్రపక్షాల పొత్తులాట*
- *ఏపీ రాజకీయాలపై హాట్ హాట్...*



## వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు

**కర్నూలు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. మట్టి గణపతిని పూజించి వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని వారు పిలుపు నిచ్చారు.

## అధికారులూ.. పంటల కాలం పట్టించుకోండి..!

**- వేలాది ఎకరాలకు వెళ్లే రహదారి దుస్థితి చూడండి**

**మిడుతూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త ;** ఎన్నో ఒడిదుడుకులు, ప్రకృతి కన్నెర్ర, వర్షాభావ పరిస్థితులు, ఇలా ఎన్నో గండాల అడ్డంకులు గట్టెక్కి, వాటిని దాటి చేతికి వచ్చిన పంటను ఇంటికి తెచ్చుకోవాలంటే అస్తవ్యస్తంగా బురదమయమైన రహదారి సమస్య అధికారులకు తెలుసు, తక్కువ నిధులతో పరిష్కారమయ్యే సమస్యను పరిష్కరించేందుకు ఎవరు ముందుకు రాలేని పరిస్థితి. మరి వేలాది ఎకరాలకు వెళ్లే రహదారి సమస్యకు పరిష్కారం ఎప్పుడు. మండలకేంద్రమైన మిడుతూరు నుంచి వనం వైపు వెళ్లే పంట పొలాలు దాదాపు 3 వేల ఎకరాలు ఉంటుంది. దీనిని వీపనగండ్ల గ్రామ పొలాలకు వెళ్లే పాత రహదారి అని కూడా అంటారు. అయితే నిరంతరం రైతులు వేలాది ఎకరాలు ఉన్న తమ పంట పొలాలకు నిరంతరం ఈ రహదారిపై వెళ్తుంటారు. కాగా జగనన్న కాలనీ వద్ద ఏర్పాటు చేసిన నీళ్ల ట్యాంకుల నీరు సక్రమంగా తరలిపోయే మార్గం లేకపోవడంతో నిరంతరం పొలాలకు వెళ్లే రహదారిపై నీరు నిల్వ చేరి బురదమయమై రైతుల రాకపోలకు సమస్యగా మారింది. పండించిన పంటలు ఇంటికి తీసుకురావడానికి బురదమయమైన ఈ రహదారిపై తీసుకొని రావాల్సి ఉండడంతో ఎద్దులబండ్లు, వాహనాలకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఎద్దులబండ్లు, వాహనాలు అదుపుతప్పిన పంట బురద నీరు పాలు కావాల్సిందే. నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉండడంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో పాదచారులు వెళ్తున్నారు. నీళ్ల ట్యాంకుల నీటిని నూతనంగా కాలువలు ఏర్పాటు చేసి సమీపంలోని వాగులోకి తరలించవచ్చు. ఈ విషయం అధికారులకు తెలుసుకు కానీ ఆ పనులు చేయడానికి నిధుల కొరత. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు మాత్రం ఏదో ఒకటి చేయాలని ఆలోచనతో స్పందిస్తారే కానీ ఏమి చేయలేని పరిస్థితి. ఇది ప్రస్తుతం రైతుల పంట కాలం, రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని నీళ్ల ట్యాంకుల నీరు తాత్కాలికంగా పక్కకు తరలిపోయేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు. మరి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.



## జగన్ నిరంకుశ పాలనకు రాష్ట్ర ప్రజలే బుద్ధిచెబుతారు..!

**-చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సామూహిక దీక్షలో పాల్గొన్న జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల**



**ఆలూరు,సెప్టెంబరు 17,ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో జగన్ నిరంకుశ పాలనకు రాష్ట్ర ప్రజలే బుద్ధిచెబుతారని మాజీ కేంద్రమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలూరు పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆద్వర్యంలో 7వ రోజు సామూహిక నిరాహార దీక్షకు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడని,రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిషలు శ్రమించారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించి తెదేపా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఇవే చివరి ఎన్నికలు అని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడుకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండ సిఐడి అధికారులు అర్ధరాత్రి అరెస్టు చేసి జైలుకు పంపడం జగన్‌రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డిని చంపిన హత్య కేసులో వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులపై దేశవ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంతో ఖండించి ముఖ్యమంత్రిపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ సైకో జగన్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి రాజమంత్రి కేంద్రగారంలో ఉంచిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెదేపా నాయకులు,కార్యకర్తలు సామూహిక దీక్షలు కొనసాగిస్తున్నారన్నారు. జగన్ జైలుకు వెళ్లాడు కాబట్టే..చంద్రబాబును కూడా జైలులో పెట్టాలనే దురుద్దేశ్యంతోనే జగన్ చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టించి అరెస్టు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒక ఉన్మాదిలా నిరంకుశ పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. అవినాష్‌రెడ్డి అరెస్టులో చేతులెత్తేసిన వైకాపా ప్రభుత్వం బాబు అరెస్టులో మాత్రం ఎక్కువ ప్రేమ చూపిందన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అవినీతి,అక్రమాలకు దూరంగా ఉన్నారు కాబట్టే ఇతర రాష్ట్రాల నాయకులు కూడా పెద్దఎత్తున సంఘీ భావం తెలుపుతున్నారన్నారు. దేశంలో నాయకులు, ఐటిఐ ఉద్యో గులు చంద్రబాబుకు మద్దతు పలికార న్నారు. జగన్ అరెస్టు సమయంలో ఎవరైనా మద్దతు పలికారా..

2లో

## గణపతి ఉత్సవాలకు సర్వం సిద్ధం ..

**- వీధుల్లో వెలసిన వినాయక మండప నిర్మాణాలు**
**- నేడు కొలువు తీరనున్న గణనాథులు**



2లో

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** కులమతాలు, చిన్నాపెద్ద అన్న బేదం లేకుండా ప్రజలందరూ కలిసి మెలిసి సంతోషంగా నిర్వహించుకునే గణపతి ఉత్స వాలకు సర్వం సిద్ధమైంది. ఉమ్మడి కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పట్టణం, పల్లెలు అన్న తేడా లేకుండా వాడవాడలా గణనాథుల కొలువుకు మండపాలను తీర్చిదిద్దారు. గత వార ం రోజుల నుండే వినాయక ఉత్స వ కమిటీల ఆధ్వర్యంలో మండప నిర్మాణాలు, వినాయక ?రపతిమల ఏర్పాటుకు సంభంధించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కొలిమిగుండ్ల మండలంతో పాటు అవుకు, బనగానపల్లె తదితర జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వినాయక ఉత్స వాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని గణేష్ ఉత్సవ కమిటీలు, గ్రామ పెద్దల అధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# బాబు అరెస్టుతో లాభపడేది ఎవరు..?

**(తరువాయి)** చంద్రబాబు నాయుడు అరెస్టు జరుగుతుంది అనే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కోటరీ తర్వాత చంద్రబాబునాయుడుకే తెలుసు. ఇక వైసీపీలో ఆ విషయం జిల్లా స్థాయి నాయకులకు ఎవరికీ తెలియదు. టిడిపిలో చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో అరెస్టు చేస్తారు అని చెప్పున్నా కూడా టిడిపిలో ఆ విషయాన్ని ఎవరు సీరియస్గా తీసుకోలేదు. మొత్తానికి బాబు అరెస్టుతో టిడిపి వర్గాలు షాక్కు గురికాగా వైసిపి వర్గాలు ఆశ్చర్యానికి లోనయ్యాయి. మొత్తానికి ఇరుపక్షాలు అంచనా వేయలేని సంఘట అది అరెస్టు తర్వాత ఎవరికి వారు దాన్ని తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ విషయంలో బాబు అనుకూల మీడియా బాబుకు మద్దతు సమకూరేలా బాగానే కృషి చేస్తున్నాయనడంలో సందేహం లేదు. అదే క్రమంలో బాబు అవినీతిని ఎండగట్టడంలో జగన్ మీడియాకు బలం సరిపోలేదు. మీడియా పోరాటంలో అటువైపు నాలుగు ఐదు మీడియా సంస్థలు ఉండగా.. ఇటువైపు కేవలం ఒక మీడియా సంస్థనే భుజాన వేసుకోవడంతో బలం సరిపోలేదు. మొత్తానికి ప్రాథమిక దశలో బాబుకు అన్యాయం జరిగింది అరెస్టు చేసే స్థాయి కేసు కాదు కేవలం కక్ష సాధింపే అనే విషయం ప్రజల్లోకి ఒక మోస్తారుగా వెళ్ళింది. దీంతో కొంతవరకు టిడిపికి సానుభూతి వచ్చింది. ఇక అధికార వైసిపి బాబు అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తుంది కానీ ఆ ప్రయత్నాలు బలంగా లేవని చెప్పక తప్పదు. రాష్ట్ర కమిటీ నాయకులు చెప్పిన విషయాన్ని జిల్లా కమిటీ నాయకులు తిప్పి చెబుతున్నారు. ఉదయం మీడియాలో రాష్ట్ర కమిటీ నాయకుల కామెంట్లు వస్తాయి. మధ్యాహ్నంకు జిల్లా కమిటీలు అదే కామెంట్లు చేస్తాయి. దీంతో సరే... అవునా... అనే స్థాయిలో మాత్రమే వైసిపి ప్రయత్నాలు ఫలించాయి. కానీ ఇదే విషయంపై టిడిపి పతాక స్థాయికి ప్రచారం చేసుకుంటుంది ఏది ఏమైనా గ్రామాల్లో రచ్చబండ దగ్గర నుంచి కార్పొరేట్ ఆఫీసులో క్యాంటీన్ చర్చల వరకు కూడా బాబుపై సానుభూతి ఒకంత ఎక్కువ కనిపిస్తోంది. మొత్తం మీద చంద్రబాబు నాయుడు అరెస్ట్ లో విషయాలు తెలిసిన తెలియకపోయినా ఏం జరిగింది అన్న విషయం పక్కన పెడితే రాజకీయంగా చంద్రబాబు నాయుడును దెబ్బ కొట్టారు పాపం... అనే మాట ప్రధానంగా వినిపిస్తుంది. దానికి తోడు అవినీతి సర్వసాధారణ మనే స్థితిలో దేశ ప్రజలు ఉండడం తెలిసిన విషయం. దీంతో మొత్తం మీద ఇప్పటికి చంద్రబాబును జైల్లో ఉంచడం వలన ప్రజల్లో ఆయన పట్ల సానుభూతి వచ్చింది అని చెప్పక తప్పని పరిస్థితి. మరి బాబు జైలు నుంచి విడుదలయ్యాక ఇదే సింపతిని కాపాడుకుంటూ ఎన్నికలకు వెళ్తాడా... లేక వచ్చిన సానుభూతిని వైసిపి డామినేట్ చేసి బాబును మళ్ళీ వెనక్కి నెట్టేస్తుందా వేచి చూడాల్సిందే.

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ సంచలనంగా మారింది. ఎన్నికల వేళ ఈ పరిణామం కొత్త సమీకరణాలకు కారణం అవుతోంది. ఇది రాజకీయంగా చంద్రబాబుకు కలిసి వస్తుందనే చర్చ సాగుతోంది. ఇదే సమయంలో వస్తున్న ప్రతిస్పందన..జరుగుతున్న పరిణామాలతో వైసీపీకి లాభం కలిగేనా..నష్టం చేస్తుందా అనే విశ్లేషణలు మొదలయ్యాయి. అయితే, ఈ మొత్తం పరిణామం వెనుక ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. చంద్రబాబు అరెస్ట్ ఇప్పుడు రాజకీయంగా కీలక అంశంగా మారుతోంది. చంద్రబాబు అరెస్ట్ గురించి స్వయంగా చంద్రబాబే సంకేతాలు ఇచ్చారు. అయితే, అటు టీడీపీ..ఇటు వైసీపీ చంద్రబాబు సంకేతాలను సీరియస్ గా తీసుకోలేదు. సింపథీ కోసమే చంద్రబాబు ఆ విధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని అంచనా వేసారు. కానీ, చంద్రబాబు అరెస్ట్ వార్తతో ఒక్క సారిగా టీడీపీతో పాటుగా వైసీపీ నేతలకు ఒక దశలో అర్థం కాలేదు. ఎన్నికలకు సిద్దం అవుతున్న వేళ చంద్రబాబును అరెస్ట్ చేస్తే అది రాజకీయంగా తమకు కలిసి వస్తుందనే లెక్కలు టీడీపీ వేస్తే... తమకు నష్టం కలగదా అనే సందేహాలు వైసీపీ నేతల్లోనూ కనిపించాయి. కానీ, జగన్ లెక్కలే వేరు అన్నట్లుగా సమీకరణాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి జగన్ విదేశీ పర్యటనలో ఉండగా.. స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో విచారణ సంస్థలు పూర్తిగా ఆధారాలు సేకరించినట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే, రాజకీయంగా లాభ నష్టాల కంటే చంద్రబాబు అవినీతిని ప్రధానంగా ప్రజల్లోకి పార్టీల్లోకి తీసుకెళ్లాలనేది ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఎంతో కాలంగా స్కిల్ డెవలప్ మెంట్ స్కాం గురించి చర్చ సాగుతున్నా... చంద్రబాబు ప్రమేయం గురించి నేరుగా అసెంబ్లీలోనే ప్రభుత్వం స్పష్టత ఇచ్చినా చర్యల దిశగా అడుగులు వేయలేదు. తాజాగా చంద్రబాబుకు ఐటీ నోటీసుల వ్యవహారంలో టీడీపీ ఆత్మరక్షణలో పడింది. చంద్రబాబు అవినీతి గురించి చర్చ సాగుతున్న సమయంలోనే.. అనూహ్యంగా స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో చర్యలు మొదలయ్యాయి. ఎన్నికల సమయంలో రాజకీయంగా ఆలోచన చేస్తే ఈ అరెస్ట్ జరిగేది కాదనే అభిప్రాయం ఉంది. చంద్రబాబు అవినీతి గురించి ప్రధానంగా ప్రస్తావన చేయటం ద్వారా మద్దతు ఇస్తారని భావిస్తున్న పార్టీలను ఆలోచనలోకి నెట్టటం మరో లక్ష్యంగా కనిపిస్తోంది. అవినీతి గురించి ఆధారాలు బయట పెడితే రాజకీయంగా ఎటువంటి నష్టం ఉండదనే నమ్మకం వైసీపీ నేతల్లో కనిపిస్తోంది. ఇక, ఇప్పుడు అధికార – ప్రతిపక్ష పార్టీల నుంచి రాజకీయంగా చోటు చేసుకొనే పరిణామాలు..వ్యూహాలు మరింత ఆసక్తి కరంగా మారే అవకాశం కనిపిస్తోంది.

## జగన్ నిరంకుశ పాలనకు రాష్ట్ర ప్రజలే బుద్ధిచెబుతారు..!

**(తరువాయి)** అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు ఆలూరు రఘు ప్రసాద్‌రెడ్డి, ఆలూరు తాలుక పరిశీలకులు ఆది నారాయణ,కర్నూలు పార్లమెంట్‌కు సంబంధించిన బిసి నాయకులు సత్రం రామకృష్ణుడు,జిల్లా ఎస్‌సి సెల్ నాయకులు జేమ్స్,రాష్ట్ర వీరశైవ లింగాయితీ అధ్యక్షులు శివరాజు,టిఎన్‌టియుసి జిల్లా నాయకులు నరసింహులు,జిల్లా కురువ సాధికారిక కమిటీ నాయకులు వెంకటరాముడు,తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప,ప్రజాసాధికారిక కమిటీ నాయకులు నాగరాజు, హొళగుంద మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,చిన్నహ్యాట శేషగిరి,రాష్ట్ర మైనార్టీ నాయకులు ఆదాం,జిల్లా నాయకులు భాస్కర్,నాగరాజు,కొమ్ము రామాంజి,మండల కన్వీనర్ అశోక్ యాదవ్,పీరన్న, సర్పంచ్ సుధాకర్, మల్లికార్జున,మంజునాథ్‌గౌడ్,నబీరసూల్,వందవాగిలి సత్యనారాయణరెడ్డి,ముద్దటమాగి తిమ్మారెడ్డి, తుంబళం గాదిలింగ,వెంకటేష్,బిజి హళ్లి వీరేంద్ర,హెబ్బటం దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు సర్వం సిద్ధం ..

**(తరువాయి)** వినాయకుల ప్రతిమల ఏర్పాటు కోసం వీధివీధినా ప్రత్యేక అలంకరణలతో మండపాలను తీర్చిదిద్దారు. మండపాల చుట్టూ ప్రత్యేక రంగుల డిజైన్లు, విద్యుద్దీపాల అలంకరణలకు ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. దీంతో వివిధ గ్రామాలలో గణేష్ ఉత్సవాల సందడి వాతావరణం నెలకొంది. ఇక వివిధ రూపాల్లో ఉన్న గణనాథుల విగ్రహాలు ప్రతిష్టకు సిద్ధమయ్యాయి. వివిధ అకృతుల్లో వున్న గణనాథులు ఇప్పటికే మండపాలకు చేరుకున్నారు. గ్రామాల్లో వారివారి స్థాయి హోదాను బట్టి గణనాథుల సైజులు వుండడం గమనార్హం కొన్ని చోట్ల రాజకీయ నాయకులు, గ్రామస్థాయి లీడర్లు హోదాకు తగ్గట్టు పెద్దపెద్ద సైజు వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయడానికి సిద్ధ మవుతున్నారు. చిన్న చిన్న కాలనీలు, సామాన్య ప్రజలు తమకు ఉన్నంతలో చిన్నసైజు గణనాథులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా వినాయక ఉత్సవాల హడావుడి సందడి కనిపిసో ్తంది. మరోవైపు నేడు జరగనున్న గణనాథుల ప్రతిష్టకు సర్వం సిద్ధమైనట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## చంద్రబాబుకు తోడుగా.. మాజీ ఎంఎల్ఏ బుడ్డా



**(తరువాయి)** సబబు అన్నారు. ఎలాంటి మచ్చలేని మహనాయకుడిని పట్టుకొని అవినీతి మరక వేయడం సరైంది కాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను ఖండిస్తూ నియోజకవర్గంలో ప్రతి రోజు రిలే నిరాహారదీక్షలు చేస్తుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, యువనాయకులు యుగందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణు, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, శ్రీశైలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ వెన్న శ్రీధర్‌రెడ్డి, నాగూర్‌ఖాన్, దగ్గుపాటి శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి, షాబుద్దీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**ఆదోనిలీగల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త ;** ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న పట్టణానికి చెందిన ఈవా రవికుమార్‌కు పట్టణంలోని కథోలిక చర్చి ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం జరిగింది. మండిగిరిలో ఉన్న రోమన్ కతోలిక చర్చిలో విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈవా రవికుమార్‌ను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈయనకు అవార్డు రావడం హర్షనీయమని పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఇటీవల ఈవా రవికుమార్‌కు ఆస్పరి మండలం నగరూరులో హెచ్ఎంగా పదోన్నతి వచ్చినట్లు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత మాట్లాడుతూ కడుపేదరికం నుంచి వచ్చిన తనను దేవుడు ఈ స్థాయికి చేర్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 37వ గణేష్ మహోత్సవ ఆహ్వాన కరపత్రిక అవిష్కరణ



**కర్నూలు విద్య, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** నగరంలోని గత రెండు సంవత ్సరాలుగా ఉత్తమ మండపం, మరియు సాంప్రదాయ నిమజ్జన కార్యక్రమ నిర్వహణకై పోలీస్‌శాఖ నుండి అవార్డు కైవసం చేసుకున్న విషయం ప్రజలకు తెలిసిందే. ఈసంవత ్సరం కూడ కర్నూలు నగరంలో అత్యంత మండప, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ చేస్తు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని ముగిస్తామని భక్తబృందం తెలియజేశారు. వివిధ రకాల సామూహిక పూజా కార్యక్రమాలు, సాంస్కృతి మేళాలు వివరిస్తు ఆర్ఆర్ హాస్పిటల్ అధినేత శ్రీ లక్ష్మిగణేష్ నగర భక్త బృందం వారి ఆహ్వాన మరియు కరపత్రిక విడుదల చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మి గణేష్ నగర భక్తబృందం అద్భుత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యంగా మహిళలు అత్యధికంగా పాల్గొని వివిధ రకాల సామూహిక పూజ కార్యక్రమాలు నిర్వహించడం, అన్నదానం కార్యక్రమం ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈసంవత ్సరం ఈభక్తబృందం వారి ఉత్సవాలను ఛత్రపతి శివాజీ మహారాజ్ 350 పట్టాభిషేకం మహోత ్సవానికి సమర్పించడం,పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఇంకా దశాబ్దాలు మండప నిర్వహణ అనేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ నిర్వహించాలని వారికి ఆదేవదేవుడు గణనాధుడి అశీస్సులు అన్ని వేళల ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో లక్ష్మీగణేష్ నగర భక్తబృందం,ఈపూరి సుబ్రమణ్యం, ఈపూరి నాగరాజు,కోట నరే ంద్రబాబు కెఇ హరినాధ్‌గౌడ్ సాయి, గోవర్ధన్, శేఖర్, నందులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో వైసీపీని గెలిపించుకుంటాం



**చాగలమర్రి, సెప్టెంబర్17,ప్రభాతవార్త:** రాబోయే 2024 ఎన్నికల్లో నంద్యాల జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని నంద్యాల జిల్లాకు నూతనంగా ఎన్నికైన సచివాలయాల డిస్ట్రిక్ సమన్వయకర్త షేక్ బాబులాల్ తెలిపారు.స్థానిక మహ బూబ్ వలి కాలనీలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో నూతనంగా ఎంపికైన జిల్లా గృహ, సచివా లయాల సారథులు సమన్వయకర్త వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్‌ను వైసీపీ నాయకులు,కార్యకర్తలు శాలువవేసి గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీలో పార్టీ కోసం కష్టపడే పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు.గృహసారథులు,సచివాలయాల మండల కన్వీనర్లతో సమన్వయంతో పనిచేసి జిల్లాలో 7 అసెంబ్లీ,1 పార్లమెంట్ స్థానాలను విజయదుందుభి మోగిస్తామన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాకు పార్టీ అధిష్ఠానం గుర్తించి గతంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడిగా,రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శిగా,తన భార్యకు రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా, డిస్ట్రిక్ సచివాలయాల సమన్వయకర్తగా పదవులు ఇచ్చి పార్టీలో పెద్ద గుర్తింపు ఇచ్చారన్నారు.ఈ పదవులన్ని వచ్చేందుకు కృషి చేసిన సాగునీటి సంఘం ప్రభుత్వ సలహాదారుడు,మాజీ విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి,ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు తమ కుటుంబం మీద ఉన్న అభిమానంతో పదవులు వచ్చేందుకు కృషి చేశారన్నారు.రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో 175 స్థానాలకు 175 స్థానాలు సాధించి వైసీపీ జెండాను ఎగురవేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్,వార్డు సభ్యులు షరీఫ్, కొత్తపల్లె అబ్దుల్లా,వైసీపీ నాయకులు ముల్లా ఖాదర్ బాషా,ఇబ్రహీం,జల్సా గౌస్,పప్పీ,సయ్యద్ బాషా, జాఫర్ అలీ,మహబూబ్ బాషా,మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వాములు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం,బిల్వార్చన, బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. మహిళలు,భక్తులతో దేవరగట్టు కిటకిటలాడింది. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

**పత్తికొండ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త :** జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన యం శ్రీనివాసులుకు ఆదివారం పట్టణంలోని జూనియర్ కాలేజీలో సన్మాణ కార్యక్రమం నిర్వహించారు. పత్తికొండ డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం వారు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులును శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసులుకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ సెక్రటరీ వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షుడు రామచంద్రరెడ్డి,ఎంఈఓ రమేష్,కళాశాల ప్రిన్సిపల్ వీరేశప్ప,సాయిబాబా,పవన్,ఇతర సంఘం సభ్యులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

– నంద్యాల గురువులకు గురుస్పందన పథకాలు



**నంద్యాల విద్య, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా వ్యక్తిత్వ వికాసాభివృద్ధికి ఉపాధా ్యయులు తోడ్పడాలని అంతర్జాతీయ ఫౌండేషన్ చైర్మన్ శా ్యమ్యూన్‌రెడ్డి పేర్కొన్నారు. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై రాయలసీమ స్థాయిలో నిర్వహించిన సదస్సులో నంద్యాల పట్టణానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు అన్నెం శ్రీనివాసరెడ్డి, కొప్పుల ప్రసాద్, మహబూబ్‌బాషా, నీలం వెంకటేశ్వర్లు, శేషఫణిలు పాల్గొన్నారు. వీరు బాషా, సాహిత్యం, సాంస్కృతిక సేవా రంగాల్లో క్రియాశీలపాత్ర పోషించారు. వీరికి జెఎన్‌టయు ప్రిన్సిపాల్ సత్యనారాయణ జ్ఞాపిక, ప్రశంసపత్రాలు అందజేసి గురుస్పందన పురస్కారంతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్ది వారిని ఉన్నతస్థాయిలో తీసుకువచ్చే బాధ్యతను ఉపాధ్యాయులు చేపట్టాలని, క్రమశిక్షనతో కూడిన విద్య ఎంతో ఉత్తమమైందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత శాస్త్రవేత డా.రవీంద్రనాద్, డా.దీవి హైయగ్రీవాచారి, డా.రవికృష్ణ, డా.సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



**బేతంచెర్ల, సెప్టెంబర్17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పండుగాగ ప్రకటించిన విశ్వకర్మ జయంతిని పట్టణంలోని విశ్వకర్మ కులవృత్తి వారు మాత్రమే ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక జీవీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు విశ్వకర్మ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేశారు. అనంతరం అర్చకులు శాస్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంకాలం మంగళవాయిద్యాలు,వివిధ వేషధారణల మధ్య విశ్వకర్మ చిత్రపటాన్ని పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.అయితే ప్రభుత్వం ముందుగా రాష్ట్ర పండుగాగ జరపాలని పెద్దఎత్తున ప్రచారం చేసినా ముఖ్యమంత్రి పర్యటన కారణంగానేమోకాని చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో విశ్వకర్మ జయంతి జరపలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.జీవీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో లింగమూర్తి, శ్రీనివాసారాచారి, వెంకటేశ్వరాచారి,పలువురు పాల్గొన్నారు.

## వేడుకలకు వేళాయే...

– మండపాల్లో కొలువుదీరిన గణనాథులు

**గడివేముల, సెప్టెంబర్17, ప్రభాతవార్త ;** మండలవ్యాప్తంగా వినాయక చవితి పండగను పురస్కరించు కొని ఆదివారంనాడు వినాయక మండపంలో గణనాథులు కొలువుదీరారు. ఆదివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి మండపాల్లో గణనాథుని ప్రతిమలను ప్రతిష్టాపన నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలకు మండలకేంద్రంలోని వీధి వీధుల్లో గణనాథున్నిరరతిమలతో పండగ శోభ సంతరించుకున్నాయి. స్థానిక శివాలయంలో గ్రామ పురోహితులు కొండూరీ నారాయణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ ప్రధాన అర్చకులు ఆదినారాయణశర్మ మాట్లాడుతూ వినాయక చవితి పండగ ముందు రోజు ఆదివారం నుంచి ఐదు రోజులు అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు జరుగుతాయని గ్రామ ప్రజలు అందరూ పూజ కార్యక్రమాల్లో పాల్గొనాలని, ఐదో రోజు గురువారం రోజున వినాయక చవితి ముగింపు గణనాథుని నిమజ్జన కార్యక్రమం ఉంటుందన్నారు. నిర్వాహకులు షణ్ముఖసాయి, రామ్‌సాయి, మహేష్‌బాబు, రాఘవేంద్ర, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**హొళగుంద,సెప్టెంబరు 17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో విశ్వకర్మ జయంతి వేడుకలు,దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి సెక్రటరీ అడ్వకేట్ సావిత్రి హాజరయ్యారు. ఈ వేడుకలు బిజెపి మండల అధ్యక్షులు ప్రసాద్,జిల్లా సెక్రటరీ సుధా ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి మరియు ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం ఒకేరోజు రావడం శుభ పరిణామమన్నారు. నరేంద్రమోడీ విశ్వకర్మ వలె ప్రపంచ ధార్మనీకుడు అన్నారు. విశ్మకర్త పథకం కింద సాంప్రదాయంగా పనిచేస్తున్న 18రకాల కులవృత్తులకు ప్రవేశపెట్టనున్నారని ఈ పథకాన్ని ఆదివారం ప్రధాని మోడీ ప్రారంభించారన్నారు. ఈపథకం ద్వారా రూ.2లక్షల రుణం,శిక్షణ, పనిముట్లు, రూ.15వేలు అందచే యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామలింగ, ప్రధాన కార్యదర్శి మహేష్,ఉలిగన్న,సీనియర్ నాయకులు జక్కన్నచారి,నాగేంద్ర,ఆచారి,రాజా తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం నందు ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**పత్తికొండ, సెప్టెంబరు 17,ప్రభాతవార్త :** భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆద్వర్యంలో ఆదివారం పట్టణంలోని శారద వృద్ధాశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సిసి రంగన్న మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు. ఉజ్వల పథకం కింద గ్యాస్ వినియోగిస్తున్న వినియోగదారులకు రూ.200లు గ్యాస్‌పై తగ్గించడం హర్షనీయమన్నారు. అలాగే విశ్వకర్మ యోజన పథకం కింద 18కులవృత్తులకు 13వేలకోట్ల30వేల కుటుంబాలకు పథకం ప్రవేశపెట్టారని ఇది అందరికి ఉపయోగపడుతుందన్నారు. ప్రధాని మోడీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రెసిడెంట్ శంకరయ్యాచారి,బిజెవైఎం నాయకులు నరేష్,బిజెపి నాయకులు శ్రీరాములు, బాలు, అజయ్,విహెచ్‌పి నాయకులు వీరరాజు,రవి, ఆర్ఎస్ఎస్ నాయకులు రామలింగ,ప్రతాప్,ఏబివిపి నాయకులు సూరి,సిసి రోహిత్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ



**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** పర్యావరణే పరిరక్షణ ధ్యేయంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, ఉపాధ్యక్షులు రామ కృష్ణుడు సౌజన్యంతో మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పిట్టం సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, జోనల్ ఛైర్మెన్ చంద్రమోహన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి స్థానంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మట్టితో తయారు చేసి పంపిణీ చేశామన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, రమణయ్య, రూపశ్రీ, మనస్వి తదతరులు పాల్గొన్నారు.

## కెఇ కుటుంబంపై విమర్శలు చేయడం తగదు



**వెల్దుర్తి, సెప్టెంబర్17,ప్రభాతవార్త :** కెఇ కుటుంబంపై వైకాపా నాయకులు లేనిపోని విమర్శలు చేయడం తగదని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయంలో ఆదివారం ఆయన తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వైకాపా నాయకులతో పాటు మండల,స్థానిక వైకాపా నాయకులు తమ నాయకుడు పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబుపై పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ హాయంలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని,ఫ్యాక్షన్‌ను ప్రోత్సహిస్తున్నారని,ప్రజలను రెచ్చగొడుతున్నారని,హత్యకేసులో సంబంధం ఉందని జైలుకు పోయేందుకు సిద్దంగా ఉండాలని ఆరోపణలు చేశారన్నారు.ఈ విషయంపై తెదేపా నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడు శ్యాంబాబు రామళ్లకోటలోని వనంశ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రజల ఎదుట పచ్చరబండపై కూర్చొని ప్రమాణం చేసి తనకు నారాయణరెడ్డి హత్యకు ఎలాంటి సంబంధం లేదన్నారన్నారు.అయినను ప్రతిసారి ఎన్నికల సమయంలో తమ నాయకునిపై ఇలా బురదచల్లే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి హాయంలో పత్తికొండ నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా నుంచి నీళ్లు మళ్లించేందుకు అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును ఒప్పించి నిధుల విడుదల చేసి పనులు చేపట్టడం జరిందన్నారు.నాలుగు సంవత్సరాల తర్వాత మిగిలిన పనులను పూర్తిచేసి తామే చేశామని నేడు ప్రకటించుకోవడం హాస్యాస్పదం అన్నారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి,అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంపై తాము నిరసనలు చేస్తుంటే పోలీసు వారితో అడ్డుకుంటున్నారన్నారు.తమ నాయకుడు చంద్రబాబునాయుడు విడుదల అయ్యేదాకా కెఇ శ్యాంబాబు సారథ్యంలో నిరసన కార్యక్రమాలను చేసూ ్తనే ఉంటామన్నారు.మండలంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నదెవరో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.ఇసుక తరలింపు మొదలుకొని ఎంఎన్ఆర్ఇజియస్ వరకు ప్రతి పనిలో అవినీతి అక్రమాలకు వైకాపా నాయకులు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,తెదేపా నాయకులు వీరభద్రుడు, రామచంద్రనాయుడు, రామక్రిష్ణఆచారి, బజారన్న,చిన్నగోపాల్‌గౌడ్,శశి,సుధాకర్‌గౌడ్,రాఘవేంద్రగౌడ్,రాంబాబు,బషీర్,సిద్దనగట్టు చంద్రుడు, నర్సాపురం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా జార్జి స్మృతి



**కర్నూలు విద్య, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు జార్జి విద్యాసంస్థల వ్యవస్థాపకులు సామేల్ జార్జి వర్ధంతి సందర ్భంగా ఆదివారం సెప్టెంబర్ 17వ తేదిన వారిని స్మరించుకోవడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాలైన కర్నూలు, మార్కాపురంల్లో విద్యాసంస్థల సా ్థపన ద్వారా విద్యాభివృద్ధి ఎంతో కృషిచేశారు. మొట్టమొదటా 1983లో ఎస్ఆర్సీ బిఇడి, డిగ్రీ, టిటిసి ఎస్ఆర్సీసి స్కూల్ మరియు కళాశాలలను కర్నూలులో స్థాపించి తరువాత మార్కాపురంలో ఇంజనీరింగ్ ఫార్మసీ నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలను స్థాపించి విద్యాభిన్నతికి ఎంతో కృషిచేశారు. ఈకళాశాలల యందు చదివిన ఎందరో విద్యార్థులు గర్నమెంటు అధ్యాపకులుగా వివిధ వృత్తులలో పనిచేయుచున్నారు. ఈసందర ్భంగా జార్జి గారిని స్మరించుకొని కళాశాలల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ జార్జి విగ్రహానికి పూలమాల వేసి ఆయన కృషిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాలల అకాడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్, మైపర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ఎఆర్పీసి ఎడి ప్రిన్సిపాల్ డా.ప్రకాష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులం పేరుతో వేదిస్తే సహించేది లేదు

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 17,ప్రభాతవార్త :** కులం పేరుతో మమ్ములను నిత్యమే వేదిస్తే సహించేది లేదని రజిక సంఘం రాష్ట్ర కార్యదరి ్శ అల్వకొండ మద్దిలేటి అన్నారు. అదివారము ఆయన కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తు బెంగుళూరు చేసిన దర్నా సందర్భముగా చాకల ఇపెట్టి శాపము వల్ల శ్రీరాముడు అడవుల పాలు అయ్యాడని అనే సందాన చంద్రబాబు నాయుడు జైలు పాలు అయ్యాడని సంబోదించడము సబబు కాదని ఇలా చేస్తే తాము కేసు నమోదు చేస్తామని అయన హెచ్చరించారు.

## నమామి ప్రణవ గణేశా..!

**(తరువాయి)** శివుని కనుకొనుటకు వచ్చింది శివున్ని అప్పగించు అని కోరుతాడు. ఈ మాటలను విన్న గజాసురుడు నివ్వెరపోయి వచ్చిన వారు రాక్షసాంతకుడగు శ్రీహరి అని తెలుసుకుని తనకు మరణం నిశ్చయమనుకుంటాడు. తన గర్భంలో ఉన్న పరమేశ్వరుడిని ఉద్దేశించి స్వామీ నా శిరస్సు త్రిలోక పూజ్యముగా చేసి, నా చర్మం నీవు ధరించు అని ప్రార్థిస్తాడు. తన గర్భంలో ఉన్న శివుడిని తీసుకోవచ్చునని గజాసురుడు అంగీకరించగా నంది తన కొమ్ములతో గజాసురుడి పొట్ట చీల్చి సంహరించడంతో శివుడు గజా సురుని గర్భం నుండి బయటకు వస్తాడు. ఇక బ్రహ్మాది దేవతలకు వీడ్కోలు చెప్పి శ్రీహరి వైకుంఠమునకు వెళ్లిగా, శివుడు నందినెక్కి కైలాసమునకు చేరుకుంటాడు..

**వినాయకోత్పత్తి:** కైలాసంలో పార్వతి తన భర్త రాకను గురించి విని సంతోషించింది. స్వాగతం చెప్పెందుకు స్నానాలంకార ప్రయత్నంలో తనకై ఉంచిన నలుగు పిండితో పరధ్యానంగా ఒక ప్రతిమను చేస్తోంది. అది చూడ ముచ్చటైన బాలుని రూపంను సంతరించుకోవడంతో దానికి ప్రాణం పోయాలనిపించి, తన తండ్రి ద్వారా పొందిన మంత్రంతో ఆ ప్రతిమకు ప్రాణ ప్రతిష్ట చేసింది. ఆ దివ్య సుందరుని వాకిట ద్వారమున కాపల ఉంచి, ఎవరినీ లోనికి రానివ్వరాదని చెప్పి లోపలకు వెళ్తుంది..ఇక కైలాసానికి చేరుకున్న పరమ శివున్ని వాకిట్లో ఉన్న బాలుడు అభ్యంతర మందిరంలోనికి పోనివ్వకుండా అడ్డుపడుతాడు..తన ఇంట్లో తనకే అవరోధమా అని శివుడు ఆగ్రహించాడు. రౌద్రంతో ఆ బాలుని శిరచ్ఛేదం చేసి లోపలికి వెళ్లాడు.. జరిగిన దానిని విని పార్వతి విలపించింది. శివుడు కూడా చింతించాడు. వెంటనే తన వద్దనున్న గజాసురుని శిరంను ఆ బాలుని మొండెంకు అతికించి ఆ శిరమునకు శాశ్వత తత్వంను, త్రిలోక పూజ్యతను కలిగించాడు. గణేశుడు గజాననుడై, శివపార్వతుల ముద్దుల బిడ్డగా ఆవిర్భవించాడు...అంతేకాక ఆదిదంపతులు ఆ బాలుడిని కుమారుడిగా స్వీకరిస్తారు..భాద్రపద శుక్ల చవితి నాడు వినాయకుడు ఆవిర్భవించాడు.. భాద్రపదం అంటే.. భద్రమైన పదం, భాద్రపదం, అనగా శ్రేయస్కరమైన స్థానం,,అదే జీవిత గమ్యమైన మోక్షం..తోజోరూపం. చతుర్ధి అంటే చవితి నాలుగు వేదాలు..

**విఘ్నాశాధిపత్యం:** ఒకసారి దేవతలు, మునులు, మానవులు పరమేశ్వరుదుని సేవించి విఘ్నములకు ఒక అధిపతిని ఇవ్వమని కోరుతారు. ఇక గజాననుడు తాను జ్యేష్టుడను గనుక ఆధిపత్యం తనకు ఇమ్మని కోరుతాడు. గజా ననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు, కావున ఆధిపత్యం తనకే ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని వేడుకుంటాడు. అందుకు శివుడు తన కుమారులతో మీ ఇద్దరులో ఎవరు ముల్లోకాల్లోని పవిత్ర నదులన్నింటిలో స్నానం చేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికే ఈ విఘ్నాధిపత్యాన్ని ఇస్తానని చెపుతాడు. ఇది విన్న కుమారస్వామి చురుకుగా, సులువుగా తన వాహనమైన మయూరంపై వెళ్లాడు. గజా ననుడు అచేతనుడిగా అయ్యాడు. మందగమనుడైన తాను ముల్లోకాల్లోని నదులని ్నంటిలో వేగంగా స్నానం చేసి రావడం కష్టసాధ్యమని, తనకు తరుణోపాయం చెప్పమని తండ్రిని వేడుకుంటాడు. వినాయకుడి బుద్ధి సూక్ష్మతకు మురిసిపోయిన శివుడు ఫలదాయ కమగు నారాయణ మంత్రంను అనుగ్రహిస్తాడు.. నారములు అనగా జలములు, జలములన్ని నారాయణుని అధీనంలో ఉంటాయి.. ఇక వినాయకుడు ఆ మంత్రం చదువుతూ తల్లి దండ్రుల చుట్టూ ప్రదక్షిణం చేయడం ప్రారంభించాడు. ఆ మంత్ర ప్రభావంతో ప్రతి తీర్థ స్నానమందు కుమారస్వామి కన్నా ముందే వినాయకుడు ప్రత్యక్షం కావడం ప్రారంభించాడు. ఇలా మూడు కోట్ల యాభై లక్షల నదులలో వినాయకుడే ముందుగా స్నానమాచరించడం చూసి కుమారస్వామి ఆశ్చర్యపడి కైలాసమునకు వెళ్లాడు.. అక్కడ తండ్రి చెంతలో ఉన్న గజాననుడిని చూచి నమస్కారించి తండ్రీ అన్నగారి మహిమ తెలియక ఆధిపత్యం అడిగాను, క్షమించండి. ఈ ఆధిపత్యం అన్నగారికే చెందుతుంది అని ప్రార్థించాడు..దీంతో వినాయకుడు కాస్తా విఘ్నాధిపతి అయ్యాడు..

## చంద్రబాబుకు మేముసైతం

- రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మహిళలు
- మహిళలు జగన్‌ను ఇంటికి సాగనంపండి
- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబుకు మేముసైతం అంటూమహిళలు రిలే నిరాహార దీక్షలో ఆదివారం పాల్గొన్నారు. టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మహిళా కార్యకర్తలు మంత్రాలయంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలందరూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీని గెలిపించి వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్‌ను ఇంటికి సాగనంపాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక ప్రజల్లోకి ఎలా వెళ్ళాలో తెలియక ముఖ్యమంత్రి జగన్ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నట్లు విమర్శించారు. ఈ రోజు చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్రంలోని మహిళలు సైతం ముందుకు వచ్చి సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి త్వరలోనే చంద్రబాబు బయటకు సచ్చీలురుగా వస్తారని వెల్లడించారు. అనంతరం మహిళలతో సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, జయరాముడు, యల్లప్ప, భానుప్రకాష్ తదితరులు సంఘీభావం తెలియజేశారు. ఈ దీక్షలో తిక్కారెడ్డి సతీమణి వెంకటేశ్వరమ్మ, శ్రీనివాస్‌రెడ్డి సతీమణి కల్పణమ్మ, నరవ శశిరేఖ, రాగవేణమ్మ, నరసమ్మ, రూతమ్మ, శకుంతలమ్మ, లక్ష్మి, రామలక్ష్మి, కావ్య, నిర్మలమ్మ, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, చావడి వెంకటేష్, విజయరామిరెడ్డి, యోబు, వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు జగన్ మూల్యం చెలించక తప్పదు



**నంద్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు జగన్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్తానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న భూమా మాట్లాడుతు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని, వైకాపాకు అడుగులకు మడుగులు ఒత్తుతు పోలీసులు వ్యవహరించడబం దారుమణమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో లబ్ది పొందిన ఐటి విభాగ నిపుణులు హైదరాబాద్, బెంగుళూరు తదితర ప్రాంతాలలో ర్యాలీలు నిరసనలు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికైన జగన్ మేల్కొని చంద్రబాబును విడుదల చేయాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. జనసేన అధినేత సరి అయిన నిర్ణయం తీసుకున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈఈ సమావేశంలో టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎ.వి.సుబ్బారెడ్డి, సిపిఐ పార్టీ నాయకులు రామాంజనేయులు, రంగనాయుడు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పూజలకు సిద్ధమైన వినాయకులు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పట్టణంలో మండపాలలో కొలువు తీరేందుకు వినాయకస్వామి విగ్రహాలు సిద్ధమయ్యాయి. శనివారం దాదాపు 65 విగ్రహాలు ఏర్పాటుకు మండపాలను అత్యంత వైభవంగా అలంకరించి సిద్ధం చేశారు. విగ్రహాల ఏర్పాట్లకు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై ఎన్.వి.రమణ తెలిపారు. విగ్రహాల ఏర్పాటుదారులు పూర్తి భాధ్యత తీసుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా మైకులు నిర్ధీత సమయాలలోనే పెట్టుకోవాలని ఆయన తెలిపారు.





## జగన్ పైశాచికానందం కోసం చంద్రబాబు అక్రమ అరెస్ట్ - మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఇటీవలే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగానే ఆదివారం ఐదవ రోజు బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ డిజైన్‌టెక్ సంస్థ, సీమెన్స్ కంపెనీ స్కిల్‌డెవలప్‌మెంట్‌లో ఎక్కడ కూడా అవినీతి జరగలేదని ఆ సంస్థ ఎండీయే ప్రెస్‌మీట్‌లో



చెప్పినా కూడా ఈ సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి జరిగిందని నారా చంద్రబాబు నాయుడు జైల్లో వేయించడం జరిగిందన్నారు. అది ఆయన చేతకానితనానికి నిదర్శనమన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి తాను బురద అంటించుకున్నాడని ఇతరులకు కూడా బురద అంటించుకోవాలనుకోవడం ఆయన చేతకానిపాలనకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా మీ తప్పును తెలుసుకుని మా ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని టీడీపీ అఖండ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కమ్ ఫోటో స్టూడియో అల్తాఫ్, ఎస్సీ సెల్ కృష్ణనాయక్, జనసేన నాయకులు భాస్కర్, మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, గుళ్లదుర్తి హరి, బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పథకాలతో పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం

- రూ.90 లక్షలతో నిర్మించిన భవనాలు ప్రారంభం



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో రూ.20 లక్షలతో నూతన పైప్‌లైన్, ముచ్చుగిరిలో రూ.40 లక్షలతో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంకు అలాగే రూ.15 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడి భవనం నౌలేకల్‌లో రూ.15 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను భవనాలను ప్రారంభించారు. గ్రామాల్లో పర్యటించిన ఎంఎల్‌ఏకు ఆయా గ్రామాల నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగరన్‌మోహన్‌రెడ్డి రూ.వేలకోట్లతో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరుగుతుందని వాస్తవాలు తెలుసుకోకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులు అభివృద్ధి పనులను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అభివృద్ధి పనులకంటే పేదవారి సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తూ సిఎం ముందుకు వెళుతున్నారని సిఎం దృష్టిలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులాంటివని అన్నారు. నౌలేకల్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన వైస్ ఎంపిపి పరమేష్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అలాగే కార్యకర్త నరసప్ప కుటుం బాన్ని కూడా ఎంఎల్‌ఏ పరామర్శించారు. ఎంపిపి శ్రీవిద్య, జడ్‌పిటిసి రాజేశ్వరి, వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, నౌలేకల్ సర్పంచ్ పల్లవి నరేష్, ముచ్చగిరి సర్పంచ్ హనుమంతు, కల్లుకుంట సర్పంచ్ ఇస్మాయిల్ వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్‌లు జాము మూకయ్య, ఎల్లప్ప, వెంకటేష్ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## గడప గడపలో వచ్చిన సమస్యలకు పరిష్కారం

**చాగలమర్రి, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు, తోడేళ్ల పల్లె, చక్రవర్తులపల్లె, ఎంతండాలల్లో గత నాలుగు రోజులుగా నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ముత్యాలపాడు గ్రామ పరిధిలో ఉన్న 1,2 సచివాలయాల్లో మండల పలు శాఖల అధికారులు సచివాలయాల సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులతో సర్పంచ్‌లు శంకరమ్మబాయి, గోవిందయ్యల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యేకు నంద్యాల జిల్లా జేసీఎఫ్ కో ఆర్డినేటర్ షేక్ బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, సాగునీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్, ఎంపిపి వెంకటరాముడు, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు గజమా



లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పై తక్షణమే పరిష్కారం చేస్తున్నమన్నారు. ముత్యాలపాడు గ్రామానికి రూ.20లక్షలు, తోడేళ్లపల్లెకు రూ.7లక్షలు, చక్రవర్తుల పల్లెకు రూ.4లక్షలు, ఎంతండాకు రూ.8లక్షలు మంజూరు చేశామని చిన్న చిన్న సమస్య లను తక్షణమే పరిష్కరించాలని అధి కారులను, నాయకులను ఆదేశించారు. ఈ గ్రామాల్లో పలువురు ఇంటి స్థలాలు కోరగా వాటిని అర్హులైన లబ్దిదారులకు ఇచ్చేందుకు స్థలాలు చూడాలని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాల కోసం జాబితాను సిద్ధం చేయాలన్నారు. త్వరలోనే ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అధికారులు, నాయకులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, నాయకులు గణేష్‌రెడ్డి, వెంకటరమణ, పవన్ కుమార్ గౌడ్, చాంద్‌బాషా, రహిమాన్, సుబ్బరాయుడు, దస్తగిరి, లూకా, లక్ష్మణనాయక్, గుర్రప్ప, ప్రసాద్, రంగయ్య, అంకాల్‌రెడ్డి, ముల్లా ఖాదర్ బాషా, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, యామ ఓబుళ రెడ్డి, యామ బాలకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి పూజ చేసిన ఎమ్మెల్యే శ్రీదేవి

**తుగ్గలి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలోని చెరువులో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఆ గ్రామాల నాయకులు ముని రెడ్డి, సచివాలయ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, నునస రాళ్ల డాక్టర్ రంగారెడ్డిలతో కలిసి గంగమ్మ తల్లికి చీర, జాకెట్, పసుపు, కుంకుమలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీశైలం జలాశయం ద్వారా రైతాంగానికి తాగు, సాగునీరు అందించేందుకు హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేసి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు. తండ్రి ఒక అడుగు ముందుకేస్తే ఆయన తనయుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మరో రెండు అడుగులు ముందుకేసి హంద్రీనీవా కాలువ నుండి పైప్‌లైన్ ద్వారా డోన్, పత్తికొండ నియోజక వర్గాలలోని చెరువులకు నీరు మళ్లించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకుంటున్నారన్నారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి క్రిష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద చెరువులకు నీళ్లు మళ్లించేందుకు నిర్మించిన పంపుహౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నారన్నారు. కావున నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లా పర్యటన సందర్భంగా షెడ్యూల్ విడుదల



**నంద్యాల విద్య, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నంద్యాల, కర్నూలు జిల్లాలో ఈనెల 19వ తేదిన పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19న నంద్యాల జిల్లాలో పర్యటన సందర్భంగా షెడ్యూల్ విడుదల చేసిందని జిల్లా డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. ఉదయం 9.30గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయంకు చేరుకోనున్నారు. 9.30 నుండి 9.45వరకు ప్రజాప్రతినిధులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని, 9.45గంటలకు హెలికాప్టర్ ద్వారా ఓర్వకల్లు విమానాశ్రయం నుండి కృష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామానికి చేరుకుంటారు. 10గంటలకు లక్కసాగరంలో అక్కడున్న ప్రజాప్రతినిధులతో పరిచయ కార్యక్రమం ఉంటుంది. 10.25నిమిషాల వరకు ఆగ్రామంలోని 68మినీ ట్యాంకులలో తాగునీరు నింపే కార్యక్రమాన్ని డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల ప్రజల తాగునీటి అవసరాల కోసం నీటిని నింపే కార్యక్రమం చేపడుతారు. 10.30గంటలకు కృష్ణగిరి నుండి హెలికాప్టర్ ద్వారా బయల్దేరి డోన్ పట్టణానికి చేరుకుంటారు. 10.55గంటలకు డోన్‌లోని పబ్లిక్ రెప్రజెంటివ్ పరిచయ కార్యక్రమం ఉంటుంది. 11.10గంటలకు బహిరంగ సభ కార్యక్రమం నిర్వహంచబడుతుంది. 11.45గంటలకు రైతులతో పరిచయ కార్యక్రమం అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం ఉంటుంది. 12.50 నుండి ఒంటిగంట వరకు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. 1.25గంటలకు హెలికాప్టర్ నుండి బయల్దేరి 1.50గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయంకు చేరుకుంటారు. అనంతరం గన్నవరం విమానాశ్రయంకు చేరుకుని విమానం ద్వారా చేరుకుంటారు. 3గంటలకు ముఖ్యమంత్రి తన నివాసానికి చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా గట్టి బందోబస్తు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

## సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోడుమూరు రూరల్, సెప్టెంబర్ 17. ప్రభాతవార్త:** కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆదివారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు స్థానిక వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపనే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ రాజకీయాలకతీతంగా పేద ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. స్థానిక వైకాపా నాయకులు అద్దుగుల రాజశేఖరరెడ్డి, పాపిరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇమ్మానియోల్, లాయర్ ప్రభాకర్, అయ్యప్ప, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజల కోసమే విశ్వఖర్మ పథకము



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** పేదమ మధ్యతరగతి ప్రజల సౌలభ్యము కోస ం ప్రదాని మోడీ సన్మదినము పురస్కరించుకుని విశ్వకర్మ పథకాన్ని ప్రవేషపెట్టారని దానికి సద్వినియోగము చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి షేక్ చాందినీ అన్నారు. ప్రదాని నరేంద్ర మోడీ జన్మ దినమును పురస్కరించుకుని స్థానిక మారెమ్మమ గుడి నందు పూజలు చేయించారు. ఈసందర్భముగా జిల్లా కార్యదర్శి చాందినీ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల సౌలభ్యము కోసం మన దేశ ప్రదాని విశ్వకఖ్మ పథకము ప్రవేషపెట్టారని దానిని ప్రతి సద్వినియోగము చేసుకోవాలని అమె కోరారు. ఇందులో బాగంగా వృత్తి నైపణ్యము కలిగిన ప్రతి కుటుంబాన్ని అదుకోవడనికి ఈ విశధ్వకర్మ ప్రవేష పెట్టారని చెప్పారు. ఇందులో బాగంగా కుమ్మరి చాకలి, వండ్రింగి దర్జీల తదితర పనులు చేసే వారికి ప్రభుత్వం రూ 2లక్షలు రుణము ఇచ్చి అదుకుంటుందని చెప్పారు. కావున దానికి సద్వినియోగము చేసుకోవాలని కోరారు.

## వివాహిత ఆత్మహత్య





**కొత్తపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త;** మండలంలోని కొక్కెరంచ గ్రామంలో విషగుళికలు తిని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుందని స్థానికులు చెబుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పాములపాడు గ్రామంలోని బనకచర్ల గ్రామానికి చెందిన అశ్విని(23) ని కొక్కెరంచ గ్రామానికి చెందిన నరేంద్రగౌడు తో 5సంవత్సరాల క్రితం వివాహమైంది. కుటుంబ తగాదాలతో ఇంట్లో ఎవరులేని సమయంలో ఆదివారం విషగుళికలు తిని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి బంధువులు భర్త హత్యచేసింటారని ఆరోపించారు. ఈ విషయంపై ఎస్సై హుసేన్‌భాష ను వివరణ కోరగా నాకు ఎటువంటి పిర్యాదు అందలేదని పిర్యాదు వస్తే కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తామని అయన తెలిపారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు



**నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ఐదోరోజుకు చేరుకున్నాయి. తహశీల్దారు కార్యాలయం ఎదురుగా చేపట్టిన దీక్షల్లో ఐదోరోజు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకు అతీతంగా ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో మహిళలు ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంను వైకాపా నాయకులు స్కాంగా మార్చి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో లబ్ధిపొందిన ఐటీ నిపుణులు నేడు లక్షల రూపాయాలు వేతనాలు ఆర్జిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు తదితర ప్రాంతాల్లో ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీలు, నిరసనలు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం మేల్కొని చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పాటు పలు ప్రజాసంఘాలు టీడీపికి మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. జనసేన నాయకులు చందు సురేష్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున దీక్ష వద్దకు తరలివచ్చి మద్దతు పలికారన్నారు. దీక్షా కార్యక్రమంలో నంద్యాల మండల కన్వీనర్ గుర్నాధ్‌రెడ్డి, గోస్పాడు మండల కన్వీనరు చంద్రశేఖర్‌రెడ్డి, రాంపల్లె రాంరెడ్డి, ముడియం కొండారెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, వెన్నపూస విశ్వేశ్వరరెడ్డి, చింతకుంట జయకుమార్‌రెడ్డి, తులసిరెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెద్దకొట్టాల కొండారెడ్డి, సదాశివరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం దీక్షను నంద్యాల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## పైపులైన్ పగిలి నీరు ప్రవహిస్తున్న పట్టించుకొని మున్సిపల్ అధికారులు

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం ఆర్‌రె కలర్‌ల్యాబ్ ఎదురుగా ఉన్న మెయిన్ పైపులైన్ పగిలి నీరు బయట ప్రవహిస్తుంది. ఈరోడ్డుపై నిత్యం భారీవాహనలు, వేలాది మంది ప్రజలు రోడ్డుపై వెళ్త అందరు అ నీటిని తొక్కుకుంటూ వెళ్తుంటారు. మోటార్ సైకిళ్ళు, కాలినడకన నడుచుకుంటూ వెళ్లె ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా పక్కనున్నటువంటి డ్రైనేజి కాల్వ వాటర్ ఈనీటిలో కలిసి ప్రవహిస్తుండడంతో ప్రజలు అనారోగ్యాల భారీనపడే అవకాశం ఉంది. అదేవిధంగా స్థానిక వైయస్ఆర్‌నగర్‌లో మెయిన్ పైపులు నిత్యం పగిలి రోడ్లపై నదిలా నీరు ప్రవహిస్తుంది. అక్కడ తాగడానికి నీరు రాక ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, స్థానిక అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## డాల్లి... షాడో.. స్మగ్లరులకు వేట..!

- : ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్‌లో డాగ్‌స్క్వాడ్ అన్వేషణ
- : 8 సంవత్సరాలలో దాదాపు 65కేసులు
- : పర్యవేక్షణపై ప్రత్యేక విధులు నిర్వహిస్తున్న అటవీశాఖ
- : విశ్వాసంతో పనిచేసే డాల్లి, షాడోలు
- : విధి నిర్వహాణలో ముందుంటున్న ఎఫ్ఎస్ఓ జయరాజు









**ఆత్మకూరు సెప్టెంబర్17, ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జునసాగర్ పెద్దపులుల అయారణ్యంలో ఎంతో పేరుగాంచిన నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోని ఎప్పటికప్పుడు విధి నిర్వహాణలో ముందుకు వెళ్తూంటారు. వన్యప్రాణుల వేటగాళ్ళు అటవీ స్మగ్లరులను పట్టుకునే ప్రయత్నంలో అటవీశాఖ మరో అడుగు ముందుకు వెసింది. ఏదైన పెద్ద నేరం జరుగుతే పోలీసుశాఖలో వెంటనే రంగంలోకి దిగేది డాగ్ స్క్వాడ్ ద్వార ఆదారాలను సేకరించి కేసులను పసిగట్టె శక్తి డాగ్ స్క్వాడ్‌కు ఉందని చెప్పవచ్చు. ఇదే తరహాలనే అటవీశాఖలో స్మగ్లరులను వేటగాళ్ళను ఆదుపుచేసేందుకు 2016 సంవతస్సరంలో డాగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. వీటి స్థితిగతులపై అటవీశాఖలో జరిగే వన్యప్రానుల వేట, స్మగ్లరులపై ఏ విదంగా పసిగడతాయనే విషయంపై ప్రభాతవార్త తెలుగు దినపత్రిక పాఠకులకు ప్రత్యేక కథనం అందించనుంది... ఆత్మకూరు డిప్యూటి వన్యప్రాని విభాగం పరిధిలో గత 8 సంవత్సరాల నుంచి డాగ్ స్క్వాడ్ స్మగ్లరులపై, వేటగాళ్ళపై ప్రత్యేక నిఘా ఉంచే విదంగా డాల్లి డాగ్ ట్రైనింగ్ పూర్తి చేసుకోని అటవీశాఖ అధికారులు సూచించే విదంగా వేటగాళ్ళను వేటాడే ప్రయత్నంలో ముందుకు వెళ్తూ అధికారులకు వెంటనే డాగ్‌కు ఉన్న ట్రైనింగ్‌తో డివిజన్ పరిధిలో జరిగే స్మగ్లింగ్‌పై వెంటనే అటవీశాఖ అధికారులు డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించుతారు. నల్లమల అటవీ ప్రాంతం పరిధిలోని ఆత్మకూరు డివిజన్ పరిదిలోని బైర్లూటి, ఆత్మకూరు, నాగు లూటి, వెలుగోడు, శ్రీశైలం రేంజ్ లలో జరిగే వేటగాళ్ళ చేతులో బలైన వన్యప్రానులపై వెంటనే పసిగట్టే విదంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి రోజు ఉదయానే వీటికి ఆహారంగా ఉడక బెట్టిన గుడ్లు, పాలు, అన్నం, బిస్కెట్లు ఆహారంగా అలవాటు చేస్తారు. అడవిలో జరిగే వన్యప్రానుల వేటలో భాగంగా స్మగ్లరులు వేటగాళ్ళు ఎక్కడెక్కడ తిరిగారన్న విషయాని వెంటనే పసిగట్టే కలిగే శక్తి ఈ డాల్లికి దక్కిందని చెప్పవచ్చు. మరో షాడో డాగ్ గత సంవత్సరం నుంచి డివిజన్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ డాగ్‌కు శిక్షణ పూర్తయిన తర్వాత స్మగ్లరులను వేటగాళ్ళను వేటాడే పని ప్రారంభం కానుంది. అడవిలో వేటగాళ్ళ చేతిలో మృతిచెందిన వన్యప్రానుల వధను అన్వేషణ చేయడంలో ముందుకు వెళ్లనుంది. మనుషులకు లేని విశ్వాసం వన్యప్రానులకు అధిక విశ్వాసం... డాల్లి.. షాడో.. డాగ్‌లకు ఆలన, పాలన చూస్తూ సరైన సమయంలో వాటికి శిక్షణ ఇస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అటవీశాఖలో విదులు నిర్వహిస్తున్న ఫారెస్టు సెక్షన్ అధికారి జయరాజు, అసిస్టెంట్ బీట్ ఆఫిసర్‌ను డాగ్ స్క్వాడ్‌కు ప్రత్యేకంగా నియమించారు. డాల్లికి షాడోకు ఆహారం, స్నానం చేయిచడం వీటిలో విది నిర్వహణ చేయించడం మనిషికి లేని విశ్వాసం వన్యప్రానులకు అధిక విశ్వాసం ఉంటుందని ఈ డాగ్ స్క్వాడ్‌లు నిరూపించుకుంటున్నాయి. విది నిర్వహాణలో ఉంటున్న ఈ ఇద్దరి అధికారులలో ఏ ఒక్కరు కనిపించకపోయిన అలవాటు పడ్డా డాల్లి.. షాడో.. డాగ్‌లు ఆహారం తీసుకోవడం మానివేయడం వంటివి చేస్తాయనే విషయాలు కొని చూస్తునే ఉంటాం. వన్యప్రానులను ఎంత ప్రేమతో దగ్గరకు తీసుకుంటే అవి అంత విశ్వాసంగా మనుషల మద్యలో ఉండే మానవుని కన్న వన్యప్రానులే ముందుంటాయని డాల్లి.. షాడో.. డాగ్‌లు మరోసారి నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు డివిజన్‌లో నిరూపించుకున్నాయి. డాగ్ స్క్వాడ్ ఆత్మకూరు వన్యప్రాణి డివిజన్‌లో 65కేసులు నమోదు... అటవీలో జరిగే వేటగాళ్ళ ఉచ్చులో ఎన్నో వన్యప్రానులు బలై పోతున్న విషయాలను అటవీశాఖ అధికారుల ద్వార మనం ఎన్నో తెలుసుకోవడం జరిగింది. డివిజన్‌లో రేంజ్‌ల పరిధిలో జరిగే వేటగాళ్ళ అన్వేషలో డాగ్ స్క్వాడ్ ఆత్మకూరు వన్యప్రాణి డివిజన్ పరిధిలో దాదాపు 65 కేసులు నమోదు చేసిన్నట్లు అటవీశాఖ గణంకాలు తెలుపుతున్నాయి. వీటి పర్యవేక్షణలో ఇద్దరు అటవీశాఖ అధికారులు జయరాజు ఫారెస్టు సెక్షన్ ఆఫిసర్, అసిస్టేంట్ బీట్ ఆఫిసర్‌ను నియమించింది. గతంలో ఈ డాగ్ స్క్వాడ్‌తో జన సంచారంలోకి తీసుకెళ్లితే వేటగాళ్ళను, స్మగ్లరులను పట్టుకునే శక్తి సామార్ధ్యాలు డాల్లి.. షాడో.. డాగ్‌లకు ఉన్నాయని చెప్పవచ్చు.